www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023
5
పశ్చిమ గోదావరి



ఉత్తమ సేవకుడిగా బొబ్బిలి



ప్రజాశక్తి - ఆకివీడు

వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్యకు మరోసారి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. సుమారు 25 సంవత్సరాలుగా వినియోగదారుల సంఘాల ద్వారా ప్రజలకు ఆయన అందించిన సేవలకుగాను బంగారయ్య ఇప్పటికే సుమారు 125 పురస్కారాలు పొందారు. దశాబ్ద కాలంగా వృద్ధుల సేవాసంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయన రాష్ట్ర, జాతీయస్థాయి పురస్కారాలు పొందారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బంగారయ్య భీమవరంలో కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ సేవకుని పురస్కారం అందుకున్నారు.

సమగ్రాభివృద్ధి దిశగా పశ్చిమ

ఇన్‌ఛార్జి మంత్రి దాడిశెట్టి రాజా
ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు
ఆలోచింపజేసిన సాంస్కృతిక ప్రదర్శనలు
16 మందికి జిల్లాస్థాయి, మరో 480 మందికి అవార్డులు, ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో మువ్వన్నెల జెండా మురిసింది. 77వ స్వాతంత్ర వేడుకల నిర్వహణతో జిల్లా పులకించింది. భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. చిన్న, పెద్ద, కుల, మత, వర్గ భేదాలు లేకుండా జాతీయ జెండా చేత పట్టుకుని స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో మునిగి తేలారు. కలెక్టరేట్ ప్రాంగణానికి వేలాది మంది తరలి రావడంతో జన సంద్రంగా మారింది. ముఖ్యఅతిథి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దాడిశెట్టి రాజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తెరపెట్టిన జిల్లాల పునర్విభజన, వ్యవస్థీకరణలో భాగంగా పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాలో తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త జిల్లా ఏర్పాటు జరిగి ఏడాదిన్నరలోపే జిల్లా సమగ్రాభివృద్ధి సాధించిందని, మరింత పురోగతి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. గత రబీలో సుమారు 848 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. వైఎస్‌ఆర్ రైతుభరోసా పథకం కింద నాలుగు విడతల్లో లక్షా 14 వేల మంది రైతు కుటుంబాలకు సుమారు రూ.186 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ ఏడాది మరో రూ.65 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. గతేడాది కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రూ.నాలుగు కోట్లు పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి రెండేసి చొప్పున పశుసంవర్ధక వైద్యశాలలు, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఆక్వా రంగంలో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 64 వేల టన్నుల చేపలు, 1.46 లక్షల టన్నుల రొయ్యల ఉత్పత్తి జరిగిందన్నారు. జగనన్న అమ్మఒడి ద్వారా సుమారు లక్షా 46 వేల మంది విద్యార్థులకు రూ.220 కోట్లు అందించామన్నారు. నాడు-నేడులో భాగంగా 718 పాఠశాలలను ఎంపిక చేసి రూ.256 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. క్షయవ్యాధి నివారణ కార్యక్రమం ద్వారా 2033 మందికి న్యూట్రిషన్ సపోర్ట్ కోసం రూ.62.45 లక్షలు, జాతీయ కుష్ఠు వ్యాధి నివారణకు 577 మందికి రూ.2.07 కోట్లు, జాతీయ ఎయిడ్స్ నివారణ కార్యక్రమం కింద రూ.3.20 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రూ.74 కోట్లు విలువైన చికిత్సలు ఆరోగ్యశ్రీ ద్వారా చేసినట్లు వివరించారు. ప్రతిఒక్కరికీ పక్కా గృహాలు నిర్మించాలనే ఉద్దేశంతో 71,283 ఇళ్లు మంజూరు చేయగా 24,151 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇప్పటివరకు రూ.515 కోట్లు వెచ్చించామని తెలిపారు. జిల్లాలో 356 మొబైల్ వాహనాల ద్వారా ఐదు లక్షల 62,395 కుటుంబాలకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. సింగిల్ డెస్క్ విధానం ద్వారా ఈ ఏడాది 236 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ కింద లక్షా 26 వేల మందికి ఉపాధి పనులు కల్పించామని, రూ.72 కోట్లు వేతనాలు చెల్లించామని చెప్పారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా రూ.50.62 కోట్లతో 392 కాలువల పనులు, రూ.67 లక్షలతో 166 డ్రెయిన్ల పనులకు అనుమతులు పొందినట్లు తెలిపారు. జిల్లాలో 535 గ్రామ, వార్డు సచివాలయాల్లో 4,371 మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 6.06 లక్షల సర్వీసులకు 6.48 లక్షల సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా జిల్లాలో 6,346 వినతులు స్వీకరించగా 4,844 సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. అనంతరం స్వాతంత్ర సమర యోధులు సతీమణి దామ అనసూర్య, యుద్ధంలో గాయపడిన సైనికుడు బండారు బాలాజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, భీమవరం ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్, డిఆర్‌ఒ కృష్ణవేణి, ఎఎస్‌పి ఎస్.సుబ్బరాజు, ఆర్‌డిఒ దాసి రాజు, మహిళా కమిషన్ సభ్యులు బూసి వినీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా


జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి


విద్యార్థినుల నృత్య ప్రదర్శన


భరతమాత వేషధారిణి

ఆలోచింపజేసిన సాంస్కృతిక ప్రదర్శనలు

వివిధ ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. ముత్యాలపల్లి విద్యార్థుల కొండ కోనల్లో డ్యాన్స్ ఆడే ఫోక్ సాంగ్, విశ్వకవి విద్యార్థుల సాంప్రదాయ నృత్యం, కాశీరాయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల వందేమాతరం మోడరన్ డ్యాన్స్, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల అలోక్య శ్రీకృష్ణ డ్యాన్స్, పిఎస్‌ఎం ఎంపి హైస్కూల్ విద్యార్థుల పాదరాగం స్వేచ్ఛా గీతం, తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులచే మా తుజే సలాం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆకర్షించిన ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాల్స్

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, రవాణా శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, అగ్నిమాపక శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గృహనిర్మాణ శాఖ, మత్స్య శాఖ, పోలీసు శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మొత్తం 11 ప్రభుత్వ శాఖల శకటాలు ఆకర్షణగా నిలిచాయి. వివిధ శాఖలకు చెందిన 15 స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

16 మందికి జిల్లాస్థాయి అవార్డులు, 480 మందికి ప్రశంసా పత్రాలు

వివిధ ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది జిల్లాస్థాయి ఉద్యోగులకు జిల్లాస్థాయి అవార్డులు లభించాయి. అలాగే మండల, గ్రామ, కలెక్టరేట్‌తోపాటు వివిధ రంగాల ఉద్యోగులు స్వచ్ఛంద సేవా సంస్థలు, సేవా కార్యక్రమాల నిర్వాహకులు మరో 480 మంది ప్రశంసా పత్రాలు కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా అందుకున్నారు. డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, ఆర్‌డిఒ దాసి రాజు, డిఎస్‌ఎల్‌ఒ కె.జాషువా, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఇఒ ఆర్.వెంకటరమణ, డిఎంహెచ్‌ఒ మహేశ్వరరావు, డిఎం సిఎస్ టి.శివరాంప్రసాద్, డ్వామా పీడీ ఎస్‌టివి.రాజేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ వేణుగోపాల్, డిపిఒ జివికె.మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్ కెఎస్‌ఎస్‌ఎస్.శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.శ్రీనివాస్, డిపిఆర్‌ఒ టి.నాగేశ్వరరావు, ఎల్‌డిఎం ఎం.నాగేంద్రప్రసాద్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఎ.కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఇఇ ఫిర్ అహ్మద్‌లకు జిల్లాస్థాయి అవార్డులను కలెక్టర్ అందజేశారు.

లభించిన బహుమతులు ఇవే

సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు లభించాయి. ఐసిడిఎస్‌కు మొదటి, తిరుమల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు ద్వితీయ, పిఎస్‌ఎం ఎంపిఎల్ హైస్కూల్‌కు మూడో బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి గృహనిర్మాణ శాఖకు, రెండో బహుమతి పశుసంవర్ధక శాఖకు, మూడో బహుమతి మత్స్యశాఖకు, నాలుగో బహుమతి వ్యవసాయ శాఖ, ఐదో బహుమతి విద్యాశాఖకు లభించాయి.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆర్‌డిఒ దాసి రాజు


ప్రశంసాపత్రం అందుకుంటున్న డిపిఆర్‌ఒ టి.నాగేశ్వరరావు


జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్రం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

వేలాదిమంది ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర భారతమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద జాతీయ జెండాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య వాదులు దేశం విడిచిపోవాలని, మన దేశాన్ని మనమే పాలించుకోవాలని సాగించిన పోరాటం ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగి ఉందన్నారు. ఈ పోరాటంలో వేలాదిమంది ప్రాణత్యాగాలు చేశారన్నారు. అయితే నేడు ఢిల్లీ గద్దెపై ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం స్వాతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడేసేలా వ్యవహరిస్తోందన్నారు. స్వదేశీ కార్పొరేట్లకు గంపగుత్తగా కొల్లగొట్టుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని మండిపడ్డారు. ఏ లక్ష్యాల కోసమైతే ఆనాడు స్వాతంత్ర సమరయోధులు పోరాడారో వాటికి విఘాతం కల్గించేలా బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. దీనిపై ప్రజలంతా మరో స్వాతంత్ర పోరాటానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ఈ నెల 30, 31 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం సమస్యలపై గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు కాంగ్రెస్ ప్రజలపై మోపిన భారాలను నిరసిస్తూ వాటిని తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అరికడతామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. బిజెపి ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీనీ నెరవేర్చలేకపోయిందన్నారు. సెప్టెంబర్ 1న అన్ని గ్రామ సచివాలయాల వద్ద నిరసనలు, 2, 3 తేదీల్లో పెద్దఎత్తున ప్రచారం, నిరుద్యోగులతో సభలు, సమావేశాలు, మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టడానికి సిపిఎం సమాయత్తమవుతోందని తెలిపారు. ప్రజలందరూ ఈ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఆందోళనలో రైతాంగం: సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

సార్వా సీజన్‌లో శివారు పంట భూములకు సాగునీరు అందకపోవడం వల్ల జిల్లాలో రైతు, కౌలు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఎకరాకూ నీరందిస్తామని ప్రకటనలకే పరిమితమవుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. కొన్నిచోట్ల సాగునీరందక నారుమడులు, వేసిన నాట్లు ఎండిపోతున్నాయన్నారు. తక్షణం అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ రాజ్యాంగ పీఠిక చదివి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, కె.పెద్దిరాజు, డి.కళ్యాణి, బి.వాసుదేవరావు, పివి.ప్రతాప్, చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జె.సత్యనారాయణ, నేతలు ఎస్‌కె.వలీ, రంగా పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు కార్యాలయం వద్ద కరెడ్ల రామకృష్ణ, అపరాలు మార్కెట్ ఆఫీసు వద్ద గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పండ్ల మార్కెట్ ఆఫీసు వద్ద పతివాడ నాగేంద్రబాబు, కూరగాయల మార్కెట్ ఆఫీసు వద్ద గొర్రెల సతీష్ కుమార్, చింతపండు మార్కెట్ ఆఫీసు వద్ద కొయ్యన రామారావు, యార్డు మార్కెట్ ఆఫీసు వద్ద మేట్రెడ్డి రమణ, ట్రాన్సుపోర్టు ఆఫీసు వద్ద పులిమంతుల రమణ, ఎరువులు ఆఫీసు వద్ద కరెడ్ల శివ తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలనుద్దేశించి సిఐటియు పట్టణ అధ్యక్షులు జవ్వాది శ్రీను, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. గూడెం తాలూకా రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ వద్ద జాతీయ జెండాను సత్తి కోదండరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్లో ఉల్లిపాయలు మార్కెట్ యూనియన్ ఆఫీస్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, యూనియన్ నేత బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. మండలం లోని ఇటుకులగుంటలో సిపిఎం, ఐద్వా ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పాల్వూరి సత్యనారాయణ జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో కండెల్లి సోమరాజు, పి.సత్యవతి మాట్లాడారు.

తణుకు రూరల్: స్వాతంత్ర ఫలాలను ప్రజలకు అందకుండా చేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర పోరాటం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, స్వాతంత్ర సమరయోధుల వారసులు ఎస్.మనోరమ, డాక్టర్ బి.రమేష్‌చంద్రబాబు, డాక్టర్ వి.రామదాసు, కె.విజయవర్మ, బిసి.భరణికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో 'స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' పేరిట ఆట, పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుబ్బల గోపీ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ అమరవీరుల కలల సాకారం దిశగా పాలన సాగడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ రిటైర్డ్ వర్కర్ నీలాపు రామారావును సత్కరించారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఆలిండియా నాయకులు పిఎల్.నర్సింహారావు, శ్రామిక మహిళా జిల్లా నాయకులు అడ్డగర్ల అజయకుమారి, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, వాన్‌బ్రీ కార్యదర్శి వి.వెంకటేశ్వరావు, ఐకెపి జిల్లా అధ్యక్షులు అడవి నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆచంట: సిపిఎం ఆధ్వర్యాన స్థానిక అమరవీరుల భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత తలుపూరి బుల్లబ్బాయి మాట్లాడగా నేతలు తోటపల్లి సత్యనారాయణ, వద్దిపర్తి అంజిబాబు, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నర్సింహమూర్తి, కుసుమే జయరాజు, రాయపల్లి మధుకిరణ్ పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక చెమ్మచెర్వు రహదారి వద్ద జయశ్రీ దుర్గాదేవి వెల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు కేతా నాగాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేతా తాతారావు, కాండ్రేకుల కనకేశ్వరావు, కేతా రాంపండు, కేతా వెంకటకృష్ణ, మంచిగంటి నాగరాజు, శ్రీను, కుడుపూడి సోమరాజు, కప్పల భానుప్రకాష్ పాల్గొన్నారు.

ఉండి: పాందువ్వలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. అనంతరం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జి.వెంకన్న, ఎం.రామయ్య, రాంబాబు, ప్రశాంత్, సుబ్రహ్మణ్యం, అర్జున్, చిట్టిబాబు, గోపాలం, వరప్రసాద్ పాల్గొన్నారు.

యలమంచిలి: చించినాడలోని అమరవీరుల స్మారక భవనం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు ఆవిష్కరించారు. బాతిరెడ్డి జార్జి అధ్యక్షతన జరిగిన సభలో మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడారు. నాయకులు దేవ సుధాకర్, తెన్నేటి స్టాలిన్, ముమ్మిడివరపు ఆంజనేయులు, చెల్లుబోయిన వడ్డీ కాసులు, మురాల రత్నప్రసాద్, జిల్లెల్ల ప్రశాంతి, బాతిరెడ్డి సుగుణ, కానేటి ప్రశాంతి, మురాల రాజేష్ పాల్గొన్నారు.

పెనుమంట్ర: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెనుమంట్రలో సిపిఎం నాయకులు ఇందుకూరి వెంకట్రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, నేతలు కోడే శ్రీనివాస్ ప్రసాద్, నంబూరి సంతోషి, మంగం సూర్యనారాయణ, చొప్ప రాహుల్ పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం కలెక్టరేట్లో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పి.ప్రశాంతి జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

మొగల్తూరు: మొగల్తూరులోని పాలపర్తివారి పేట, గాంధీబొమ్మ సెంటర్ ప్రాంతంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జి.అనితకుమారి, ఎంపిడిఒ కార్యాలయంలో వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆ సంఘ మండల అధ్యక్షుడు అనంతపల్లి హరినాథ్‌బాబా, పిఎసిఎస్ వద్ద ఛైర్‌పర్సన్ మోటుపల్లి రామభాస్కరరావు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.

పాలకొల్లు: పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ మాట్లాడగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ వల్లభు నారాయణమూర్తి, కర్నేన గౌరునాయుడు, పెచ్చెట్టి బాబు, జివి, కర్నేన రోజారమణి పాల్గొన్నారు. వైసిపి ఆఫీస్, గాంధీ బొమ్మ సెంటర్లలో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ జాతీయ జెండా ఎగురవేశారు. వైసిపి నేతలు మేకా శేషుబాబు, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ , చిలువూరి వర్మ, సందక సత్తిబాబు పాల్గొన్నారు. జనసేన స్తూపం వద్ద సినీ నిర్మాత బన్నీ వాసు జెండావిష్కరించారు. యునైటెడ్ కాపు క్లబ్ సారధ్యంలో గవర్నర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు వీరాసత్యంను సత్కరించారు. పాలకొల్లు రెడీమేడ్ గార్మెంట్స్ అసోసియేషన్ సారధ్యంలో 77 అడుగుల జాతీయ జెండాతో బివిఆర్‌ఎం గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు ఊరేగారు.

తణుకు: మున్సిపల్ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం వైసిపి కార్యాలయం, బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండా ఎగరవేశారు. టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ జాతీయ జెండాను ఎగరవేశారు. జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్రారావు, భగత్‌సింగ్ విగ్రహం వద్ద న్యాయవాది వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేశారు.

ఆకివీడు: దేశంలో యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహారాజు పిలుపునిచ్చారు. త్యాగవీరులు సాధించిన స్వాతంత్ర ఫలం, వారి ఆకాంక్ష అప్పుడే నెరవేరుతుందన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక వ్యవసాయ సహకార బ్యాంక్ ప్రాంగణంలో పివిఎల్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు వేగేశ్న వెంకటరాజు (యండగండి శ్రీను), సహకార బ్యాంకు కమిటీ ఛైర్మన్ కేసిరెడ్డి మురళీధర్‌రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, ఎంపిపి కటారి రాజ్యలక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్ పుప్పాల సత్యనారాయణ (పండు), వంగా జ్యోత్స్న, బ్యాంక్ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ జామి హైమావతి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి కటారి రాజ్యలక్ష్మి, ఐభీమవరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి గాలి సామ్రాజ్యం, దుంపగడప డిగ్రీ కళాశాల వద్ద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుజాత, విద్యా వికాస్ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ బలరాంబాబు డిగ్రీ కళాశాల వద్ద సిద్దాని మాధవ జెండాలు ఎగురవేశారు.

యలమంచిలి: మండలవ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రావూరి వెంకటరమణ బుజ్జి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ త్రిశూలపాని, తహశీల్దార్ పి.సునీల్‌బాబు, సర్పంచులు బర్రె మేరీప్రసాద్ గంటా శాంతకుమారి, మేడిది జ్ఞానమణి, పొన్నమండ నాగరాజు, అనిశెట్టి మల్లికా నవదుర్గారావు, అమూల్య, జీవరత్నం పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తొలుత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి 125 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, ఎంపిడిఒ కార్యాలయం, ఫిష్‌మార్కెట్, మున్సిపల్ కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. నరసాపురం కోర్టు ప్రాంగణంలో జిల్లా అదనపు జడ్జి, మండల న్యాయ సేవాసంస్థ ఛైర్మన్ పి.విజయదుర్గ, నరసాపురం ప్రథమశ్రేణి శాఖా గ్రాందలయం వద్ద 13వ వార్డు కౌన్సిలర్ తోట అరుణ కుమారి, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆరో వార్డు కౌన్సిలర్ పటివడ పద్మ మార్కండేయులు, టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్, రాయిపేటలో బండారు మాధవనాయుడు కార్యాలయం వద్ద టిడిపి సీనియర్ నాయకులు చిటికెల రామమోహన్‌రావు, సింగంసెట్టి తాతాజీ, సీతారామపురం కలవకొలను తాతాజీ లేస్ ట్రేడ్ సెంటర్లో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జాతీయ జెండాలు ఎగురవేశారు. తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా వరసగా రెండోసారి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

రచ్చకెక్కిన వైసిపిలో విబేధాలు

పాలకొల్లు: పాలకొల్లులో వైసిపిలోని విబేధాలు మరోసారి రోడ్డునపడ్డాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తొలుత వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ ఆధ్వర్యాన నిర్వహించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్ వద్ద జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంలో మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబును వేడుకకు ఎందుకు ఆహ్వానించలేదని, సీనియర్లకు గౌరవం ఇవ్వడం లేదంటూ పెచ్చెట్టి కోటేశ్వరరావు కేకలు వేశారు. దీంతో యడ్ల తాతాజీ అనుచరుడు ఉనికిల శ్రీనివాస్ కోటేశ్వరరావును అడ్డుకున్నారు. దీంతో ఇరుపక్షాలు రోడ్డుపై ఘర్షణకు దిగడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అక్కడే ఉన్న కవురు శ్రీనివాస్‌తోపాటు గుడాల గోపీ, మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ తదితరులు అక్కడే ఉన్నా జోక్యం చేసుకోకపోవడం కొసమెరుపు.

నిట్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు


డ్రోన్‌తో ఎగురవేసిన జాతీయ జెండా

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఎపి నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి సూచించారు. ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రి మాట్లాడుతూ అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విభిన్న ఆలోచనలు చేస్తూ కొత్త కొత్త ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని సూచించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జిబి.వీరేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిట్ పూర్వ విద్యార్థులు సుందర్ రాజు, విష్ణు డ్రోన్ ద్వారా జాతీయ జెండాను ఎగరవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముందుగా శాస్త్రి జాతీయ జెండాను అవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ కురుమయ్య, డాక్టర్ జయరామ్, సాస్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కిరణ్ తీపర్తి, ఆచార్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ ఫణికృష్ణ, డాక్టర్ సంతోష్, డాక్టర్ కృష్ణమూర్తి, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్లో వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

భీమవరం: జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో నూతనంగా ఆధునికీకరించిన వశిష్ట కాన్ఫరెన్స్ హాలును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం ప్రారంభించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, ఆర్‌డిఒ దాసి రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి సమావేశ మందిరాన్ని పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్, సీటింగ్ ఏర్పాట్లు బాగా చేశారని గృహ నిర్మాణ శాఖ అధికారి బి.పిచ్చయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఒ టి.నాగేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వీరవాసరం

మండల వ్యాప్తంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుందరాజు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద వైస్ ఎంపిపి అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, పంచాయతీ వద్ద సర్పంచి చికిలే మంగతాయారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, తహశీల్దార్ కార్యాలయం వద్ద దండు అశోక్ వర్మ, సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మార్టేరు సెంటర్లో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థలో ఎడిఆర్ ఎం.భరతలక్ష్మి జెండాలను ఆవిష్కరించారు.

కాళ్ల :సమాజంలో అందరూ బాగుండాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు అన్నారు. కాళ్ల పిహెచ్‌సి వద్ద పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రంగా విగ్రహాలకు నివాళులర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. పిహెచ్‌సి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కొండా రాజేష్ కుమార్ బాపిరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే కలవపూడి, పెదఅమిరం, ఏలూరుపాడు జువ్వలపాలెం, దొడ్డనపూడి, కాళ్ల, కోలనపల్లి, పలు గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పెదఅమిరంలో డొక్కు సోమేశ్వరరావు, కలవపూడిలో గేదెల జాన్, కోలనపల్లిలో కొనకంచి సూర్యనారాయణమూర్తి జెండాను ఎగురవేశారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు, నీలాద్రిరాజు, కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ కాళ్లకూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు. పెదఅమిరంలో డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు జెండాను ఆవిష్కరించారు.

గణపవరం : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పమ్మి లక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి దండు వెంకట రామరాజు, డిగ్రీ కాలేజీ వద్ద ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, గణపవరం, సరిపల్లి, పిప్పర, కేశవరం, అప్పన్నపేట, జల్లికాకినాడ మొయ్యేరు, వెంకట్రాజపురం, ముప్పర్తిపాడు, పంచాయతీల వద్ద ఆయా గ్రామ సర్పంచులు జెండాను ఆవిష్కరించారు.

పాలకొల్లు రూరల్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, సగంచెరువు, శిల్లపూడి, వాలమర్రు


కాళ్ల : వస్త్ర పంపిణీ చేస్తున్న కనుమూరి బాపిరాజు

గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు కడలి నాగమణి, నడపన శ్రీనివాసరావు, గంటా సత్యనారాయణ జెండా ఎగురవేసి దేశ నాయకులు చేసిన సేవలు కొనియాడారు. అనంతరం నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. దగ్గులూరులోని మదీనా ఫౌండేషన్ తరపున హజీ షేక్ ధరం మదీనా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాగ సత్యనారాయణ, పెద్దలు పాల్గొన్నారు.

ఆచంట : దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, వారి త్యాగాలను ఎన్నటికీ మరువలేమని ఎంఎసి ఛైర్ పర్సన్ చిల్లే లావణ్య అన్నారు. ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద, వివిధ ప్రభుత్వ, ప్రయివేట పాఠశాలల్లో, కళాశాలల్లో, పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, సర్పంచులు పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలోని స్కూళ్ళు, కాలేజీల్లో అంగన్‌వాడీ సెంటర్లలో, తహశీల్దార్ కార్యాలయంలో, ఎండిఒ కార్యాలయంలో జెండా వందనం చేశారు. ఎస్‌వికెపి కళాశాల కరస్పాండెంట్ కెవిఎస్.రాజు మాట్లాడుతూ కాలేజీ స్థాపించి 50 సంవత్సరాలైన తరుణంలో ఎంతో పురోగతి సాధించామన్నారు. ఎండిఒ శ్రీనివాస్ దొర, తహశీల్దార్ గురుమూర్తి రెడ్డి కార్యాలయాల్లో జెండా వందనం నిర్వహించారు.

పోడూరు : గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచుల చేతుల మీదుగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్‌వి కృష్ణారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి సబ్బితి సుమంగళి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.సుహాసిని, సర్పంచులు శెట్టిబత్తుల సువర్ణరాజు, ముద్దు గుల్ల పూర్ణిమ, తానేటి బాబూరావు, దొమ్మేటి శ్రీను పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. తరువాత బార్ అసోసియేషన్ హాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ దాసం సునీల్‌కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ పిఎస్‌ఎ.భద్రుడు, కె.ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలో వేడుకలను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అలాగే తాలూకా ఆఫీస్ సెంటర్లో మాజీ ఎంఎల్‌ఎ ఈలి నాని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వాకర్స్ భవన్ వద్ద ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చలం అధ్యక్షతన నిర్వహించారు. తాడేపల్లిగూడెం వైసిపి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తనయుడు కొట్టు విశాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

పాలకోడేరు : వీరుల త్యాగాలను మరవకూడదని ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపిపి సత్యనారాయణ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప ఎంపిపిలు ఆరాది లక్ష్మీతులసి, చోడవరపు నరేష్, ఎంపిడిఒ పీఠ కోటాలు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఎల్‌ఎ మంతెన రామరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచారు. కోరుకొల్లులో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగీంద్ర కుమార్ పాల్గొన్నారు. విస్సాకోడేరు సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు డిఆర్ స్వర్ణలత జెండాను ఆవిష్కరించారు. సౌత్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నిశాంత్ దండతులు విద్యార్థులకు విద్యాసామగ్రి, దుస్తులు అందజేశారు. శృంగవృక్షం వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

ఉండి : ఉండి రూరల్ బ్యాంకులో పేరిచర్ల సూర్యనారాయణ రాజు, యండగండి రూరల్ బ్యాంకులో డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, ఉండి ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న పింగళి వెంకయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద సన్నిధిరాజు చలపతిరావు, ఉండి మెయిన్ సెంటర్లో కాంగ్రెస్ స్థూపం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సోడదాసి గంగయ్య, కొండలరావు, చింత ఆదిశేషు, షేక్ భాషా పాల్గొన్నారు.

అత్తిలి : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎవి.రామాంజనేయులు జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు భూపతి రవీంద్రరాజు, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

తణుకురూరల్ : ఎన్‌కెఎన్‌డి మహిళా కళాశాల (జూనియర్) ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సెల్‌బి ఆగ్రో ప్రయివేట్ లిమిటెడ్ తణుకు, మేనేజింగ్ డైరెక్టర్ చిలుకూరి రామకృష్ణారావు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్యనారాయణ, అధ్యక్షులు కెవి సుబ్బారావు పాల్గొన్నారు. రూట్స్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎల్‌కె త్రిపాఠి జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎన్.సుధాకర్‌వర్మ, బి.విద్యాకాంత్ పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : జాతీయ జెండాను ఎగురవేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు ఎస్పి యు.రవిప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పి యు.రవిప్రకాష్ బివిఎస్ జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో, ఎస్పి కార్యాలయంలో అడిషనల్ ఎస్పి. ఎస్.ఎం.సుబ్బరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మొగల్తూరు : ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొగల్తూరుకు చెందిన తొయ్యేటి శేషమ్మ జ్ఞాపకార్థం వారి మనుమలు, శిష్టా సోదరులు, 2023లో పదిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు.


పాలకోడేరులో..

స్వాతంత్ర స్మారక నాణేల ప్రదర్శన

పోడూరు:భారత ప్రభుత్వం వివిధ ప్రత్యేక సందర్భాల్లో విడుదల చేసిన స్మారక నాణేలను స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతల గరువులో కొల్లాబత్తుల సూర్యకుమార్ మంగళవారం ప్రదర్శించారు. వివిధ దేశాల కరెన్సీ సేకరణే హాబీగా కలిగిన సూర్యకుమార్ మాస్టారు సేకరించారు. స్వాతంత్ర సమరయోధుల ముఖచిత్రంతో ముద్రించిన స్మారక నాణేలు, అంబేద్కర్ స్మారక నాణెం, కుకా ఉద్యమ స్మారక నాణెం, పోర్ట్ బ్లెయిర్ జైలు స్మారక నాణెం, ఇండిపెండెన్స్ డే మెడల్ మొదలైన వాటిని పాఠశాలలో ప్రదర్శించారు. విద్యార్థులు వాటిని తిలకించారు.

క్రీడాకారులకు అభినందనలు

కాళ్ల : ఈ నెల 12, 13 తేదీల్లో పాలకోడేరు హైస్కూల్లో గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి ఉత్సవాల్లో బొండాడ గ్రామ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయులు పి.మోహన్‌రావు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు అభినందన సభ మంగళవారం నిర్వహించారు. గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి ఉత్సవాల్లో మహిళల త్రో బాల్ విభాగంలో బొండాడ క్రీడాకారులు జిల్లాస్థాయిలో విజయం సాధించారు. ట్రోఫీ, సర్టిఫికెట్‌తో పాటు రూ.5 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. యామినీ దేవి, శ్యామల కళ్యాణి, బి.యశోద, ఎం.ఝాన్సీ, పి.శృతి, జి.సౌమ్య, సిహెచ్.అనూష క్రీడాకారులను, పీడీ విజయశ్రీని అభినందించారు. గ్రామ సర్పంచి మన్నే వరలక్ష్మి నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించిన వారిలో ఉన్నారు.

జాతీయ జెండాకు అవమానం

కాళ్ల:కాళ్లకూరు హరిజన పేటలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం ఎగురవేసిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రముఖులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వెళ్లిపోయారు. అయితే వెళ్లిన కాసేపటికే జెండా కిందకు జారిపోయింది. జాతీయ పతాకాన్ని ఇంత నిర్లక్ష్యంగా కట్టడం ఏంటని, కనీస గౌరవం ఇవ్వడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ద్వారకాతిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి - కాళ్ల

దొడ్డనపూడి గ్రామ సుభిక్షం కోసం ఏటా ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నామని దొడ్డనపూడి గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు అన్నారు. దొడ్డనపూడి రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి గ్రామస్తులు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి కొల్లి సుబ్బారావు మాట్లాడుతూ సుమారు వంద మందితో స్వామివారి దర్శనానికి బయలుదేరామన్నారు. పాదయాత్ర చేసేవారికి అల్పాహారం, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మాజీ ఎంపిటిసి కందులపాటి వీర రాఘవులు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలని, రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. గురువారం నాడు వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటామన్నారు.

భీమవరానికి అవార్డు రావడం అభినందనీయం : ఎంఎల్‌ఎ

భీమవరంరూరల్:పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. విస్సాకోడేరు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు అత్యంత నాణ్యతగా, వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం గుర్తించి భీమవరానికి గృహ నిర్మాణ పరంగా అవార్డు, ప్రశంసా పత్రం ఇవ్వడం అభినందనీయమని, లబ్ధిదారుల కోరిక మేరకు గృహ నిర్మాణాలు చేస్తున్న పళ్ల ఏసుబాబును ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలానికి చెందిన పలువురు కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు అందుకున్నారు. స్వల్ప కాలంలోనే రెండు అవార్డులు పొందిన ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి, ఎన్ఆర్ఇజిఎస్ టిఎ ఎం.బాపూజీ, ఇఒపిఆర్‌డి పివివిఎస్ రాంప్రసాద్, తహశీల్దార్ కార్యాలయం నుంచి సిఎస్ ఆర్ఐ పోతురాజు, కంప్యూటర్ ఆపరేటర్ సుధీర్, ఆలమూరు వెటర్నరీ వైద్యులు డాక్టర్ జి.రవికాంత్ అవార్డులు అందుకున్నారు. వారికి ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి), తహశీల్దార్ దండు అశోక్ వర్మ, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ తదితరులు అభినందించారు.

తాడేపల్లిగూడెం : భీమవరంలో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ తహశీల్దార్‌గా తాడేపల్లిగూడెం తహశీల్దార్ వై.దుర్గాకిషోర్, ఉత్తమ అధికారిగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె.మల్లికార్జునరావు కలెక్టర్ పి.ప్రశాంతి చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

ఆకివీడు : జిల్లా ఉత్తమ ఎంఇఒగా ఆకివీడు మండల విద్యాశాఖ అధికారి ఎ.రవీంద్ర అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏటా ఓ ఎంఇఒకు అందించే ఉత్తమ సేవా అవార్డు ఈ సంవత్సరం రవీందర్‌కు దక్కింది. ఆయన ఐదేళ్లుగా సేవలందిస్తుండగా, ప్రస్తుతం కాళ్ల, ఉండిలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా భీమవరంలో మంగళవారం ఆయన అవార్డు అందుకున్నారు.

ఆచంట : స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపిడిఒ వివిఎస్‌విఎల్.జగన్నాథరావు కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును రెండోసారి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎఎంసి ఛైర్ పర్సన్ చిల్లే లావణ్య, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు అభినందించారు.

పోడూరు : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ ఎఇ ఎల్.శ్రీనివాస్ కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా సేవా అవార్డు అందుకున్నారు. భీమవరం కలెక్టరేట్ వద్ద పురస్కారం అందుకున్నారు.

ఉండి : గతేడాది పలు విభాగాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ డిప్యూటీ తహశీల్దార్ అవార్డును ఎస్.వీరాస్వామి నాయుడు అందుకోగా, గ్రామ రెవెన్యూ అధికారి విభాగంలో వాండ్రం విఆర్ఒ సైదాడ చిన్నారావు, ఉత్తమ సర్వేయర్ విభాగంలో మండల సర్వేయర్ రత్నావళి, విఆర్ఎల విభాగంలో చిలుకూరు విఆర్ఎ కొడవర్తి శ్రీనివాస్, వాండ్రం విఆర్ఎ కోణాల రవి, గ్రామ సర్వేయర్ల విభాగంలో కలిసిపూడి సర్వేయర్ మారుతి, చిలుకూరు గ్రామ సర్వేయర్ ఆశ, వినియోగదారుల సంఘం కార్యదర్శి విభాగంలో యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్ గోపాలకృష్ణంరాజు అవార్డులను కలెక్టర్ పి.ప్రశాంతి చేతులమీదుగా అందుకున్నారు. పోలీస్ శాఖకు చెందిన ఉత్తమ సేవా పతకాన్ని ఉండి ఎఎస్ఐ సుబ్బారావు నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా అందుకున్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, హింస లేని జీవితం మహిళలకు కావాలని కోరుతూ భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళలు నిర్భయంగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని గాంధీజీ ఆనాడు చెప్పారని నేడు పట్టపగలే మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ ఘటనలు ప్రపంచాన్ని సిగ్గుతో తలవంచుకునేలా చేసినా ఇప్పటి వరకు దోషులపై చర్యల్లేవని తెలిపారు. దిశ, పోక్సో ఇవన్నీ ప్రచారార్భటంగా ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్.అప్పాయమ్మ, గంగ, ఎన్.భవాని, ఆర్.పద్మావతి, బి.జ్యోతి పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - ఉండి

విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నింపి ప్రతిభను వెలికి తీసేందుకే విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగదు ప్రోత్సాహకాలను కొన్ని సంవత్సరాలుగా అందిస్తున్నట్లు ఛైర్మన్ నల్లా సత్యకిరణ్ కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారం, మూడు 5వ తరగతి విద్యార్థులకు, ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు మొత్తం సుమారు రూ.80 వేలతో ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జెడ్‌పిటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చిన విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లా వెంకట కుమారి, యలమర్తి శ్రీనివాసాచారి, గజపతిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆచంట: విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహిస్తే మంచి ఫలితాలు వస్తాయని సర్పంచి సుంకర సీతారామ్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొడమంచిలి జెడ్‌పి హైస్కూల్లో మన ఊరి అసోసియేషన్ తరపున నెక్కంటి రవీంద్రనాద్ కుమార్ పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు పెదపూడి సుప్రియకు రూ.2 వేలు, వర్ధనపు స్పందన రూ.1,500, చికిలే సౌజన్యకు రూ. వెయ్యి నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసాపత్రం, మెడల్స్, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైట్ల శ్రీను, గంటా శ్రీనివాసు, నెక్కల సాయి రవికుమార్ పాల్గొన్నారు.

భీమవరం రూరల్: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తుందుర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామ సర్పంచి ఆరేటి వెంకట సత్య వీరస్వామి నాయుడు (పెద్దబ్బులు) స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్డు తాతాలు, ఆరేటి కాశి, ఆరేటి రాజు, రామకృష్ణ, కోయ నగేష్, దొరబాబు, వెంకట ప్రదీప్, స్కూల్ హెచ్‌ఎం కొల్లి సూర్యచంద్ర సాయిరాం పాల్గొన్నారు.

వీరవాసరం :స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రతిభా విద్యార్థులకు సబ్బారపు వెంకట్రావు అండ్ కమల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు అందజేశారు. తొలుత స్కూల్ ఛైర్మన్ చుండూరి మునలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. 2022 - 23 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు మెమెంటోలు, డిక్షనరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాసరావు, ట్రస్ట్ ఛైర్మన్ సబ్బారపు వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.